www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 27 ఏప్రిల్ 2023

5

అన్నమయ్య

ఆర్‌టిసి బస్టాండ్‌లో ఆర్‌ఎం పరిశీలన

బస్టాండ్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఆర్‌ఎం రాము

ప్రజాశక్తి - రాయచోటి

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో నిర్వహిస్తున్న పనులను బుధవారం ఆర్‌ఎం రాము బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌక ర్యాలు కల్పించాలన్నారు. పనులు వేగవంతం చేసి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం మరుగుదొడ్లను, కార్గోలను తనిఖీ చేశారు. ఫ్యాన్లు పనిచేయకపోవంతో త్వరగా మరమ్మతులు చేయించాలని డిఎంను ఆదేశించారు. ఆయన వెంటన డిఎం ధనుంజయ, సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ సీనియర్, జూనియర్ ఫలితాల్లో బాలికలు తమ హవా కొనసాగించారు. బుధవారం సాయంత్రం విడుదలైన ఫలితాల్లో ఉమ్మడి కడప జిల్లాలోని విద్యార్థినులు తమ సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 46 శాతం ఉత్తీర్ణతతో 13వ స్థానం, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 60 శాతం ఉత్తీర్ణతతో 12వ స్థానంలో ఉమ్మడి కడప జిల్లా నిలించింది.

బాలికలదే హవా!

జూనియర్ ఇంటర్‌లో 46 శాతం

సీనియర్ ఇంటర్‌లో 60 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన ఇంటర్ పరీక్షలకు 35,886 వేల మంది హాజం య్యారు. జూనియర్ ఇంటర్‌లో 8,702 మంది బాలురు హాజరు కాగా 3,494 మంది పాస య్యారు. బాలికలు 10,137 మంది హాజరు కాగా 5,109 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 46 శాతం, సీనియర్ ఇంటర్‌లో 7,568 మంది బాలురలో 4093 మంది, బాలికల్లో 9,488 మందిలో 6,137 మంది పాస య్యారు. సీనియర్ ఇంటర్‌లో 17,056 మంది పరీక్షలకు హాజరు కాగా 10,230 మంది పాస్ కావడంతో 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 13వ స్థానం, సీనియర్ ఇంటర్‌లో 12వ స్థానంలో నిలిచింది. ఐదేళ్ల ఇంటర్ ఫలితాలను పరిశీలిస్తే 2019లో ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలురు 9,927 మంది హాజరు కాగా 4,261 మంది పాసయ్యారు. 43 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 10,941 మంది హాజరు కాగా 6,0 21 మంది పాసయ్యారు. 55 శాతం ఉత్తీర్ణత సాధించడం గమ నార్హం. మొత్తం మీద ఇంటర్ బాల బాలికలు 20,868 మంది పరీక్షలకు హాజరు కాగా 10,282 మంది పాస్ కావడం తెలిసిందే. 53 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. 2019లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బాలురు 9,020 మంది హాజరు కాగా 4,963 మంది పాసయ్యారు. 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 9,863 మంది హాజరు కాగా 6,562 మంది పాసయ్యారు. 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద ఇంటర్ బాలబాలికలు 18,853 మంది పరీక్షలకు హాజరు కాగా 11,525 మంది ఉత్తీర్ణత సాధించారు. 61 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. 2020లో ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలురు 10,173 మంది హాజరు కాగా 3,982 మంది పాస్ కావడం గమనార్హం. 39 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 11,892 మంది హాజరు కాగా 6,457 మంది పాసయ్యారు. 54 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద ఇంటర్ బాలబాలికలు 22,070 మంది పరీక్షలకు హాజరు కాగా 10,430 మంది ఉత్తీర్ణత సాధించారు. 47 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. 2020 ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బాలురు 8,869 మంది హాజరు కాగా 4,189 మంది పాస్ కావడం గమనార్హం. 47 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 10,015 మంది హాజరు కాగా 5,844 మంది పాసయ్యారు. 58 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద ఇంటర్ బాలబాలికలు 18, 884 మంది పరీక్షలకు హాజరు కాగా 10,033 మంది ఉత్తీర్ణత సాధించారు. 53 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. 2021 అకడమిక్ ఇయర్‌లో మొదటి సంవత్సరంలో కరోనా విజృంభణ కారణంగా 26,100 మంది, ద్వితీయ సంవత్సరంలో 23,461 మంది బాలబాలికలు పరీక్షలకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. అనంతరం 2021లో ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలురు 10,006 మంది హాజరు కాగా 3,367 మంది పాస్ కావడం గమనార్హం. ఈలెక్కన 34 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 11,102 మంది హాజరు కాగా 5,241 మంది పాసయ్యారు. 47 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద ఇంటర్ బాలబాలికలు 21,108 మంది పరీక్షలకు హాజరు కాగా 8,608 మంది ఉత్తీర్ణత సాధించారు. 41 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. 2021లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బాలురు 10,624 మంది హాజరు కాగా 4,402 మంది పాస్ కావడం గమనార్హం. 41 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 10,844 మంది హాజరు కాగా 6,2 28 మంది పాసయ్యారు. 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద ఇంటర్ బాలబాలికలు 21,468 మంది పరీక్షలకు హాజరు కాగా 10,630 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 50 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. ఏదేమైనా ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా చివరి వరుసలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది.

ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి - రాయచోటి

పాఠశాలల సందర్శనల పేరుతో ఉపాధ్యాయులను వేధించడం, అక్రమంగా సస్పెండ్ చేయడం మానుకోవాలని, లేకపోతే ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారని ఫ్యాప్టో నాయకులు హెచ్చరించారు. బుధవారం పదో తరగతి మూల్యాంకనం నిర్వహిస్తున్న సాయి ఇంజినీరింగ్ కళాశాలలో భోజన విరామ సమయంలో నిరసన తెలియ చేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ జనరల్ రాయచోటి రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖాధి కారులు కక్ష పూరితంగా వ్యవహ రించడం సరికాదని అన్నారు. ఎస్‌టియు నాయకులు అనిల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఉద్దేశ పూరితంగా సస్పెండ్ చేయడం మానుకోవాలని అన్నారు. సిబతుర్ రహ్మాన్ మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ వైఖరి మార్చుకోవాలన్నారు. యుటిఫ్ నాయకులు హరిప్రసాద్ మాట్లాడుతూ ఐఎఎస్‌లు ఇంతకు ముందు ఎపుడు ఇలా తరగతిలోకి వెళ్లి ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం వంటివి చేయలేదన్నారు. హరి బాబు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సమస్యలు లేకుండా అధికారులు చూడాలని, ప్రవీణ్ ప్రకాశ్ ఇలా చేయడం ఉపాధ్యాయ హక్కులు కాలరాడమేనని వాపోయారు. బిటిఎ నాయకులు రామ చంద్ర మాట్లాడుతూ ఇలా అయితే భవిష్యత్తులో తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఫ్యాపో జిల్లా నాయకులు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తీరు విద్యావ్యవస్థని నిర్వీర్యం చేసే విధంగా ఉందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో లోపాలుంటే సరిదిద్దాల్సింది పోయి వ్యవస్థ మొత్తాన్ని లోపాల పుట్టగా చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని ప్రజలలో చులకన చేసేలా చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు మహమ్మద్, రెడ్డెప్పరెడ్డి, రమణయ్య, ఇక్బాల్, శ్రీనివాసులు, సిద్ధయ్య, రజ్జాక్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

విద్యతోనే సమాజాభివృద్ధి : కలెక్టర్

వసతి దీవెన చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

ఉన్నత విద్యతోనే సమాజాభివృద్ధి, కుటుంబ ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. జగనన్న వసతి దీవెన పథకం కింద జిల్లాలో 34,836 మంది విద్యార్థులకు చెందిన 31,846 మంది తల్లులు బ్యాంకు ఖాతాలకు రూ.33.72 కోట్లు ముఖ్యమంత్రి జమ చేసినటు తెలిపారు. బుధవారం అనంతపురం జిల్లా, నార్పల బహిరంగ వేదిక నుంచి జగనన్న వసతి దీవెన పథకం కింద రూ.912.71 కోట్ల ఆర్థిక సాయాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జగన్ జమ చేశారు. కార్యక్రమానికి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఒ సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జాకీర్ హుస్సన్, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్పతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన పథకం కింద ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థుల భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. విద్యారంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. జిల్లాలో జగనన్న వసతి దీవెన పథకం కింద ఎస్‌సి సంక్షేమం 4,540 మంది విద్యార్థులకు రూ.4.32 కోట్లు, ఎస్ టి సంక్షేమం 1072 విద్యార్థులకు రూ.1.02 కోట్లు, బిసి సంక్షేమం 13,655 విద్యార్థులకు రూ.13.17 కోట్లు, ఈబిసి కింద 4,896 విద్యార్థులకు రూ.4.81 కోట్లు, ముస్లిం మైనారిటీ కింద 5,215 మంది విద్యార్థులకు రూ.5.06 కోట్లు, కాపు సంక్షేమం కింద 5,396 మంది విద్యార్థులకు రూ.5.24 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ కింద 612 మంది విద్యార్థులకు రూ.6.07 లక్షలు జమ చేశారన్నారు. జగనన్న వసతి దీవెన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు జగనన్న వసతి దీవెన పథకం సంబంధించి మెగా చెక్కును విద్యార్థులు, విద్యార్థులు తల్లులకు కలెక్టర్ అందజేశారు.

మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి

సిపిఎం-సిపిఐ రాజకీయ ప్రచార భేరిలో నాయకులు

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని, దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, నరసింహులు అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక శ్రామిక వ్యతిరేక, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన రాజకీయ ప్రచార భేరి బుధ వారం మండలంలో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, రక్షణ, ఎల్‌ఐసి, బ్యాంకులు, ఓడరేవులను కార్పొరేట్ వ్యక్తులైన అదాని, అంబానీలకు అమ్మేస్తున్నారు. గో రక్షణ పేరుతో నిత్యం మైనార్టీలను, దళితులపై దాడులకు తెగబడుతున్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి పేదల అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానని హామీ ఇచ్చారని ఏమైందని ప్రశ్నించారు. మోడీ హటావో దేశం బచావో నినాదంతో ప్రజలందరూ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు రవికుమార్, టి.రాధాకృష్ణ, చౌడవరం శంకరయ్య, జ్యోతి చిన్నయ్య, శివరామకృష్ణ దేవర, మణి, కృష్ణ చైతన్య, జయరాం, నాగమ్మ, రాజశేఖర్, సులోచనమ్మ, కేశం ప్రసాద్, దార్ల నాగేశ్వరరావు, సరోజినమ్మ, గంగయ్య, దాసరి జైచంద్ర, వెంకటరమణ, హరి ప్రసాద్, చెన్నకేశవ, పెంచల య్య, వెంకటేష్, రోజమ్మ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** బిజెపి అధికా రంలోకి వస్తే ప్రధానమంత్రి మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యద ర్శులు శ్రీనివాసులు, నరసింహులు అన్నారు. ప్రచార భేరి జీపు జాతా సాయం త్రం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పి.మహేష్, రాయుడు, సికిందర్, వెంకటయ్య, సులోచనమ్మ, రాజశేఖర్, నాగమ్మ, నాగేశ్వరరావు, జయరాం, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : ప్రచార భేరిలో మాట్లాడుతున్న నాయకులు

రాజంపేట : మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు

మేడేను విజయవంతం చేద్దాం

మదనపల్లె అర్బన్: మేడే వేడుకలను జయప్రదం చేద్దామని బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. మేడేను పురస్కరించుకుని అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు, రెడ్డి సాహెబ్, రాడ్ బెండర్స్ అసోసియేషన్ రవి మాట్లాడుతూ పట్టణంలోని బిల్డింగ్ అసోసియేషన్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు రమణ, రామాంజులు, మురళీ, నాగేశ్వరరావు, రవి, రెడ్డెప్ప, నటరాజాచారి, కరీముల్లా, నారాయణ, బాబు, మల్లికార్జున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నిరసన తెలుపుతున్న బిసి నాయకులు

విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించండి

మున్సిపల్ కమిషనర్‌కు బిసి నాయకుల వినతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని బిసి సంఘాల నాయకులు కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీలను జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్ట కమిటీ నాయకులు, విఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షులు పొదల నరసింహులు, పాల ఏకరి సంఘం నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సగర ఉప్పర సంఘం నాయకులు గంగులప్ప కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి కులాల అభివృద్ధి కావాలని అనేక పోరాటాలు చేసిన జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను పట్టణంలో ప్రతిష్టించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరుపుకోవడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నామన్నారు. ఈ పోరాటంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆ మహాత్ముడి ఫోటోలను అధికారికంగా పెట్టగలిగినామని గుర్తు చేశారు. విగ్రహ ప్రతిష్ట చేసుకోవడానికి గానూ స్థలం కేటాయించమని కోరుతున్న కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు వేణు గోపాల్, జి.కృష్ణమూర్తి, నాగరాజు, రెడ్డెప్ప, వెంకట స్వామి, రెడ్డి కిరణ్, వేణు గోపాల కృష్ణమూర్తి, శ్రీనివాసులుతోపాటు పలువురు పాల్గొన్నారు.



విద్యార్థికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

విద్యార్థులకు వరం 'కంటి వెలుగు' : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వైఎస్ఆర్ కంటి వెలుగు విద్యార్థులకు వరంలాంటిదని ఎమ్మెల్యే శికాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో వెనుకబాటుతనానికి కంటిచూపు ఒక కారణం కాకూడదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం ద్వారా కంటి దోషాలున్న విద్యార్థులందరికీ పరీక్షలు నిర్వహించారు. అవరమైన వారికి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. కంటి చూపు లోపం ఉన్న 11 మంది విద్యార్థులకు కంటి అద్దాలును పంపిణీ చేశారు.

గృహ నిర్మాణాల్లో వేగం పెంచండి : కమిషనర్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణాల్లో వేగం పెంచాలని మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ హౌసింగ్ అధికారులు, వార్డు ఇంజినీరింగ్ కార్యదర్శులకు సూచించారు. బుధవారం నారాయణరెడ్డిపల్లె లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను కమిషనర్ పరిశీలించారు. సకాలంలో సిమెంట్, ఇసుక అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు సకాలంలో జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ కార్యదర్శులు, మున్సిపల్, మెప్మా,హౌసింగ్ అధికారులతో సమీక్ష చేశారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో అన్ని విధాల సహకరించాలని సూచించారు. ఇళ్లు పూర్తయిన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.

ఇంటర్‌లో 'సిద్ధార్థ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఇంటర్ పరీక్ష ఫలితాలలో సిద్ధార్థ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపల్ ఇ.వెంకటరెడ్డి, ఎఒ ఇ.హేమంత్ కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఇంటర్ సెకండియర్ ఎంపిసిలో బి.ఉదయధీరజ్ 984 మార్కులు, కె.సాయి ప్రసన్న 983 మార్కులు, కె.సరయు 980 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసిలో కె.అర్షియ 977 మార్కులు, ఎస్.మెహతాజ్ 976 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో ఆర్.లహరి 464 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఎస్.జె.ఫాయెస్ సుల్తానా 463 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఎ.భుసర అంజూమ్, బి.సందీప్ నాయక్, ఎస్.భవిష్య చైతన్య 459 మార్కులు సాధించారని, జివి.రమ్యశ్రీ 458 మార్కులు, సి.జ్యోతి వర్మ 457 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థికి తీపి తినిపిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి

వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు : గిరీష

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషాతో కలిసి ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్మాణాలకు సంబంధించి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా ప్రతి అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. లే అవుట్‌లలో ముఖ్యంగా విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, రామసముద్రం, నిమ్మనపల్లె మండలాలలో 73 లేఔట్లు ఉన్నాయన్నారు. ఈ లేఔట్‌లలో 7,777 ఇళ్లు మంజూరు కాగా 1073 ఇళ్లు పూర్తయ్యాయని ఇంకా145 ఇల్ల నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉందన్నారు. ఇంకా ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో 10 లేమవుట్లలో వాటర్ సప్లై లేదని 15 రోజులు లోపల నీటి సదుపాయం కల్పించాలన్నారు. మే 5వ తేదీ నాటికి అన్ని లే అవుట్‌లలో కరెంటు సదుపాయం కల్పించాలన్నారు. పట్టణ ప్రాంత పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో ఇళ్లను మంజూరు చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. టిడ్కోలో రోడ్డు, డ్రెయినేజీ, విద్యుత్తు, నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకుని లేఅవుట్ వారీగా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని అధికారులను ఆదేశించారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. కొన్ని మండలాల్లో అనుకున్న స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరగడంలేదని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సతీష్ కుమార్, ట్రాన్స్‌కో ఇఇ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - రాయచోటి

2024 సంవత్సరంలో నిర్వహించబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.అల్లా బకాష్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 150 సీట్లు వస్తాయన్నది ఎంత నిజమో రుద్రరాజు సారథ్యంలో ఎపిలోనూ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడలో నిర్వహించిన జై భారత్ దీక్ష సభను చూసి ప్రతిపక్షాల్లో భయం పుట్టిందన్నారు. కార్యక్రమంలో ఎపిసిసి డెలిగేట ఎస్ఎండి గౌస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణ, తాలూకా మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, చిన్నమండెం మండలాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, రామాపురం మండల అధ్యక్షుడు రామదాసు, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు రమణ, సంబేపల్లి మండల అధ్యక్షుడు రామచంద్ర ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అల్లాబకాష్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ మునీంద్రనాయక్

ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం

ప్రజాశక్తి-కలకడ

ఉపాధ్యాయులకు వృత్యాంతరపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఇఒ మునీంద్ర నాయక్ తెలిపారు. పాఠశాలల సామాజిక తనిఖీలో భాగంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదర్శ పాఠశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పాల్గొని మాట్లాడారు. పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. భౌతిక వనరులు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులు, ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పాఠశాల ఫైర్ సేఫ్టీ నిర్వహించు వివిధ రకాల పరీక్షలు, సవరనాత్మక బోధన సహ పాఠ్య కార్యక్రమాలపై చర్చించారు. భోజనవసతి, జగనన్న విద్యా కానుక, గ్రంధాలయము, ప్రయోగశాల, బోధన అభ్యసన సామాగ్రి. వృత్యాంతర శిక్షణ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించు సౌకర్యాలు, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, లింగ వివక్షత లేకుండా, పాఠశాలలో పరిసరాల్లో బాలికల రక్షణ, బాల్య వివాహాల నిషేధము, బడిబయట పిల్ల లను పాఠశాలలో చేర్పించుట, అంశాలపై ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.

మహిళలకు భోజనాన్ని అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-రామాపురం

మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహాభారత యజ్ఞంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. మైనార్టీ నాయకుడు మహబూబ్‌బాషా, సరస్వతిపల్లె సర్పంచ్ మునీర్‌బాషా ఆధ్వర్యంలో మహాభారత యజ్ఞానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గడికోట మోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాత కార్యక్రమం ఎంతో పవిత్రమైందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాలతో మెలిగినప్పుడు అన్ని విధాల రాణించిన వారవుతారని మోహన్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రమేష్‌రెడ్డి జడ్‌పిటిసి రమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, యువనేత వెంకటసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, దామోదరనాయుడు, ఓబులేసు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మంచినీటిని ఏర్పాటు చేసిన అధికారులు

చలివేంద్రాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ : ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

'తూతూ మంత్రంగా చలివేంద్రాల నిర్వహణ' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. పట్టణంలోని సచి వాలయాల్లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రారంభమైన తొలి రెండు రోజులు ప్రజలకు అందుబాటులో తాగునీరు ఉండేవని, తర్వాత నీటి కుండలు శుభ్రం చేయడం కానీ, నీరు నింపే కార్యక్రమంగానీ చేపట్టలేదని సచివాలయాలకు వచ్చే ప్రజలు ఆరోపించారు.తహశీల్దార్ ఆదేశాల మేరకు ఒక్కరోజు చలివేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారానికి మండల కేంద్రానికి వస్తుంటారని, తాగేందుకు నీరు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారని ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు బుధవారం నీటి కుండలను శుభ్రం చేసి, స్వచ్ఛమైన నీటిని నింపి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి

చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన 'నల్లారి'

ప్రజాశక్తి -కలకడ

గత కొద్దిరోజుల క్రితం మృతి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ కుటుంబాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. చంద్రశేఖర్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. గతంలో మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన కుమారులు ఉమాపతి, దేవరాజ్, భార్య లక్ష్మమ్మలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, తారకేశ్వర్, త్యాగరాజు, రవిచంద్రమోహన్, ఆనందరెడ్డి, పీరయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

కలకడ : వాలంటీర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్ నారాయణ తెలిపారు. మండలంలోని దిగుపాలెం సచివాలయం పరిధిలోని ఏనుగొండ పాలెం పంచాయితీ నందు ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్ట్‌కు ఎస్‌టి అభ్యర్థి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 27వ తేదీ నుంచి 30 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

విస్తృతంగా మా నమ్మకం నువ్వే జగన్..

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండల పరిధిలోని మంగంపేట ఆర్‌ఆర్ సెంటర్ వన్ స్ట్రీట్ నెంబర్ 9, 10, 11, 12, 13, 14 వీధులలో బుధవారం రైల్వేబోర్డు డిఆర్‌యుసిసి మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం భవిష్యత్ జగనన్నే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ గురజాల శారదమ్మ, కోవూరు రామలక్ష్మమ్మ, మోహిన, లతా శ్రీకాంత్ పుల్లయ్య వెంకటేష్ వెంకటసుబ్బయ్య వెంకటరమణ వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలేవి?

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మనిషి తన దయనందిన జీవితంలో ప్లాస్టిక్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. నేడు ప్రతి అవసరానికి ప్లాస్టిక్ వినియోగం పతాక స్థాయికి చేరింది. ప్లాస్టిక్‌తో వచ్చే అనర్థాలను గుర్తించలేని మనిషి అన్ని అవసరాలకు విరివిగా వినియోగిస్తూ దీర్ఘకాల ఇబ్బందులకు బాటలు వేసుకుంటున్నాడు. ప్లాస్టిక్ వినియోగించరాదని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ దుకాణదారులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టున్నప్పటికీ బి.కొత్తకోట పట్టణంలోని దుకాణయజమానులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదేశాలను విస్మరిస్తున్నారు. ప్రస్తుతం గ్రామస్థాయి నుంచి పట్టణాలు, నగరాల వరకు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లతో పాటు ప్లాస్టిక్‌తో తయారైన వస్తువులు నిత్యం వినియోగిస్తున్నారు. వాటి వ్యర్థాలను మురికినీటి కాలువల్లోనూ, పట్టణ శివారు ప్రాంతాలలోనూ, రహదారులకు ఇరువైపులా, చెరువుల్లో పడవేస్తూ ఉండటంతో ప్రస్తుతం మానవ మనుగడకు, పర్యావరణానికి పెనుముప్పుగా తయారవుతోంది. దీనిని నియంత్రించాల్సిన అధికారులు, పాలకులు ప్రేక్షకపాత్రకే పరిమితమవుతూ చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీ కొట్టులు మొదలుకొని తోపుడుబండ్ల వ్యాపారులు, చిల్లర వర్తకులు, పెద్దపెద్ద మాల్స్, దుకాణాల వరకు ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వినియోగం గణనీయంగా పెరిగింది. పట్టణంలో వివాహాలు, శుభకార్యాలు, సమావేశాలు బహిరంగ సభలు జరిగినప్పుడు నీళ్ల ప్యాకెట్లు, భోజనంప్లేట్లు, టీగ్లాసులు, భోజనం వడ్డించే టేబుళ్లపై పరిచే కవర్లు, క్యారీ బ్యాగులు, స్పూన్లు, ఐస్‌క్రీమ్ కప్పులతోపాటు వివిధ వినియోగాన్ని నియంత్రించాల్సి ఉంది. నియంత్రించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రకే పరిమితం కావడంతో ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ప్లాస్టిక్‌ను అతిగా వినియోగించడం వల్ల పర్యావరణ హానితోపాటు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిసి ప్లాస్టిక్‌ను ఉపయోగించడం మాత్రం మానుకోవడం లేదు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా పేపర్‌బ్యాగులు, పేపర్‌కప్పులు, వినియోగించడం పట్ల ప్రజలను చైతన్యపరుస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పర్యావరణ ప్రేమికులు, ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా ప్లాస్టిక్ వినియోగం వల్ల తలెత్తే అనర్థాలను చాటిచెబుతూ ప్రజల ఆలోచనా విధానంలో మార్పును తీసుకొచ్చి ప్లాస్టిక్‌ను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పట్టణంలో రోడ్డుపై ప్లాస్టిక్ వ్యర్థాలు

దుకాణదారులకు నోటీసులు

పట్టణంలో దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం చేయరాదని నోటీసులు జారీ చేశాం. వారం రోజుల్లోగా పూర్తిగా ప్లాస్టిక్ నిషేధానికి తగు చర్యలు తీసుకుంటాం. కాదని దుకాణదారులు ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

-బి.రమాదేవి, నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్

ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలి

ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులు కృషి చేయాలి. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుంది. మనుషులు కేన్సర్ వంటి భయంకరమైన రోగాల బారిన పడే ప్రమాదముంది. ప్లాస్టిక్ వినియోగంతో మా కుటుంబ సభ్యులే కేన్సర్ బారిన పడ్డారు. ప్రజలు ఇకనైనా ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలి.

- ఖలీల్‌అహ్మద్, మాజీ ఎంపిపి

మల్లయ్య కొండ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

తంబళ్లపల్లి : ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లికి సమీపంలోని మల్లయ్య కొండపై ఉన్న భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మల్లయ్య కొండను సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ కెఆర్.మల్‌రెడ్డి, ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజారి ఈశ్వరప్ప, మల్లికార్జునలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఇఒ రమణ, ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్ శేషు, ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. అందరి సమిష్టి సహకారంతోనే మల్లయ్యకొండను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. విద్యుత్ సరఫరా కోసం మూడు సింగల్ సైజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటుకు సహకరించిన మెడికల్ షాప్ నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి కరీం, రామ్మూర్తి, బాలకృష్ణారెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. **ములకలచెరువు :** మండలంలోని ప్రతి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. పాతములకలచెరువులో శివాలయం పున నిర్మాణపు పనులకు భూమి పూజ చేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులు రూ.1.56 కోట్లుతో చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి సాయిలీలా ఉమా మహేష్, జడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల రజనీ సురేంద్ర, సర్పంచులు రహమత్, బికె.జయచంద్ర కుమార్, సంధ్యా జనార్దన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ అశ్విని, విద్యుత్‌శాఖ ఎఇ రామలక్ష్మణ్, మండలస్థాయి అధికారులు, సర్పంచులు ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టరు'తో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-నందలూరు

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన వైద్యం అందుతుందని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మారుమూల ప్రాంతం టంగుటూరు సచివాలయం పరిధిలోని చింతకాయలపల్లి, గట్టుమీదపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద గ్రామీణులకు, వృద్ధులకు, గర్భిణులు, బాలింతలకు ఇంటి దగ్గర్లోనే వైద్యం అందించే గొప్ప కార్యక్రమం ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 67 మంది మధుమేహం, రక్త పోటు, గర్భిణులు, బాలింతలు, క్షయ రోగులకు వివిధ జబ్బులకు వైద్యపరీక్షలు, మాత్రలు పంపిణీ, ఆరోగ్య సలహాలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం శంకరమ్మ, సుబ్బయ్య, 104 సిబ్బంది పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

పల్లగట్టు ద్వీపానికి పడవలో వెళుతున్న అధికారులు

'పల్లగట్టు ద్వీపాన్ని' పరిశీలించిన టూరిజం అధికారులు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని కోనాపూరం గ్రామం సమీపంలోని సోమశిల వెనుక జలాలలో ఉన్న పల్లగట్టు ద్వీపాన్ని ఎపి టూరిజం అధికారులు బుధవారం పరిశీలించారు. టూరిజం అభివృద్ధి సౌకర్యాలు, నీటి వనరులు, బోటింగ్ కోసం సందర్శించినట్లు సమాచారం. ఈబృందంలో జిల్లా డిటిఒ టూరిజం, ఇరిగేషన్ ఎస్ఇ, టూరిజం ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

సోమ్లా నాయక్ సేవకులు ఆదర్శనీయం

ప్రజాశక్తి-పీలేరు

గుప్త దానాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సంఘ సేవకులు శ్రీదుర్గా గ్యాస్ ఏజెన్సీ అధినేత సోమ్లా నాయక్ అందించిన సేవలు ఆదర్శనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. సోమ్లా నాయక్ రెండవ వర్ధంతి కార్యక్రమం బుధవారం స్థానిక శ్రీదుర్గా గ్యాస్ ఏజెన్సీ ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు అమరేంద్ర నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి ఒక గిరిజన కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి ఇంజినీరుగా స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన తర్వాత ఎన్నో వందల గిరిజన కుటుంబాలకు ఆసరాగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో సోమ్లా నాయక్ సతీమణి బి.పద్మావతి, కుమారుడు, కోడలు బి.అమరేంద్రనాయక్, బి.నాగమణి బాయ్, కుమార్తె పి. కవిత, మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షాహిన్ షా, కోశాధికారి షాజహాన్, కార్యదర్శి మోదిన్ బాష దుర్గా గ్యాస్ హరి, రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాల, ముష్టూరు కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటారు. రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాలలో మదనపల్లెకు చెందిన పఠాన్ మహమ్మద్ షాహిద్ ఖాన్ (బైపిసి) ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 974/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. రెడ్డివారిపల్లి మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో 55 మందికి గాను 44 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరంలో 64 మందికి 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ కెఎస్‌ఎన్.మూర్తి తెలిపారు. నిమ్మనపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలినాయనపల్లికి చెందిన కే.నరసింహులు కుమారుడు కె.కార్తీక్ (ఎంపిసి) 931/1000 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచారు, 901 మార్కులతో సైదాపేటకు చెందిన మహమ్మద్, కె.సంధ్య (బైపిసి) 891 మార్కులు సాధించి కాలేజీలో ఉత్తమ ప్రథమ ప్రతిభ చాటారు.కస్తూర్బా గాంధీ కళాశాల నుంచి నుంచి ద్వితీయ సంవత్సరం సిఇసి ఫలితాల్లో 29 మందికి గాను 16 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం పియుసి ఫలితాల్లో 33 మంది విద్యార్థులకు గాను 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 62 మందికి 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఆ కళాశాల ప్రిన్సిపల్ రాధా కృష్ణ, ఎం.ఎస్.ఎన్ మూర్తి, ముని వెంకటమ్మ, అభినందనలు తెలిపారు.

వివేకా కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పదు

ప్రజాశక్తి - వేంపల్లె

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రవీంద్రారెడ్డి

చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, కాబట్టి మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయడం తప్పదని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవీంద్రారెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ మంచితనం గురించి జిల్లా ప్రజలకు తెలియడానికి నువ్వేమీ పుచ్చలపల్లి సుందరయ్యావా లేక తరిమెళ నాగిరెడ్డివా అని బీటెక్ ప్రశ్నించారు. టిడిపి నాయకులపె నిందలు మోపి రాజకీయంగా జిల్లాలో మళ్ళీ తిరగాలని ఎంపీ అవినాష్‌రెడ్డి భావిస్తున్నారని అన్నారు. వివేకా కూతురు డాక్టర్ సునీతకు త్వరలో న్యాయం జరుగుతుందన్నారు. తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిపై న్యాయ పోరాటం చేస్తున్న డాక్టర్ సునీతలాంటి వ్యక్తులు పార్టీలోకి వస్తున్నారంటే ఎలాంటి అభ్యంతరాలు చెప్పాల్సిన అవసరం ఉండదన్నారు. రాజకీయ పార్టీలకు న్యాయ పోరాటం చేసే వ్యక్తులే కావాలన్నారు. ఇంత వరకు సునీతమ్మతో ఎలాంటి సంప్రదింపులు చేయలేదని, వారికి రాజకీయ ప్రవేశం చేయాల్సిన యోచన కూడా లేదని ఆయన వెల్లడించారు. విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, శేషారెడ్డి, పాపిరెడ్డి, వీరభద్ర, డక్కా రమేష్, జబీవుల్లా, గణేష్ నాయక్, ఏమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, గోగుల మల్లికార్జున, మారుతి, పిపి చెంద్రాయుడు, పూల అల్లాభక్షు, ఈశ్వరయ్య, యుగంధర్, వేమ కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు

రసాయనాలు లేని వ్యవసాయమే లక్ష్యం

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నవధాన్యాల సాగుపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు ర్యాలీ చేశారు. ప్రతి రైతు నవ ధాన్యాలు సాగు చేయాలరని మాస్టర్ ట్రైనర్ మధుకర్ తెలిపారు.రసాయనాలు లేని వ్యవసాయమే లక్ష్యంగా ముందుసాగాలన్నారు. ఈ సంవత్సరం జిల్లాకు రాగి పంట వేయుటకు సబ్సిడీతో విత్తనాలు ఇస్తారని మండల వ్యవసాయాధికారి తెలిపారు. ప్రతి ఒక్క రైతు స్వతహాగా ఘన జీవామృతం తయారు చేసుకొని, విత్తనాలు బీజామృతంతో విత్తనశుద్ధి, నారుశుద్ధి చేసుకొని విత్తుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి తట్టుకొని, తక్కువ వర్షపాతంతో కూడా విత్తనాలు మొలకలు వస్తాయని చెప్పారు. 365 రోజులు ఎదో ఒక పంటతో భూమిని కప్పి ఉంచాలని తెలిపారు. భూమిలో కార్బన్ శాతం పెంచాలంటే ఎక్కువ మొక్కలు పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రూ.3 కోట్లతో రెడ్డెమ్మ కొండ అభివృద్ధి

ప్రజాశక్తి-గుర్రంకొండ

మండలంలోని చెర్లోపల్లి రెడ్డెమ్మ దేవస్థానం ఆలయ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని ఆలయ చైర్మన్ టి.నరసింహారెడ్డి, ఇఒ మంజుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల ముందు దేవస్థానం ఆదాయం రూ.10 లక్షలు ఉండేదని, ప్రస్తుతం కోటి రూపాయల వరకు పెరిగిందని చెప్పారు. గర్భాలయ ముఖ మండపం రూ.1.50కోట్లు, పుష్కరిణి పునర్నిర్మాణం రూ.25 లక్షలు, జాతీయ రహదారి నుంచి అమ్మవారి దేవస్థానం వరకు రోడ్డు నిర్మాణానికి ఒక కోటి రూపాయలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. నిధుల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్ అమ్మవారిసేవా టికెట్లు, ఇ-హుండీ, ఇ-డొనేషన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి కూడా తగినన్ని నిధులు మంజూరు చేయుటలో సహకరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న వెంకట సుబ్బమ్మ

నెరవేరిన ప్రజల చిరకాల కోరిక

ప్రజాశక్తి-నందలూరు

బస్టాండు కూడలిలో మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్న ప్రజల చిరకాల కోరిక నెరవేరేందుకు పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం ఎంపిటిసి పునగాని వెంకటసుబ్బమ్మ చేతులు మీదుగా ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంబు సూర్యనారాయణ, కాంట్రాక్టర్ ఫల్గుణ యాదవ్‌లు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆదేశాల మేరకు ఈ పనులను చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అక్కి వెంకటరమణ, గ్రామస్తులు పెనుబాల నాగసుబ్బయ్య, భవన నిర్మాణ కాంట్రాక్టర్ రేగి మడుగు శంకర, ఫిట్టర్ సుబ్బయ్య, ఎముక దుర్గయ్య పాల్గొన్నారు.

పిల్లలకు టీకాలు వేస్తున్న నర్సులు

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి-కలకడ

పుట్టినరోజు ప్రతి బిడ్డ మొదలు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మల్లికార్జున తెలిపారు. మండల కేంద్రమైన కలకడ సచివాలయంలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి పిల్లవానికి వ్యాధిని శక్తి పెంపొందించడం వల్ల రోగాల బారిన పడకుండా ఉండేందుకు టీకాలు ఔషధంగా పని చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వేయించేందుకు సిద్ధం కావాలన్నారు. పిల్లలు వ్యాధుల బారిన పడకుండా టీకాలు నిరోధిస్తాయని చెప్పారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి, తల్లిదండ్రులకు సూచన, సలహాలు అందించారు. వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉదయం పది గంటల తర్వాత బయటకు వెళ్లకూడదన్నారు.కొబ్బరినీరు, మజ్జిగ వంటి ద్రావణాలను తర చుగా అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు కూడా అప్ర మత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు విరివిగా రుణాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మోహన్ తెలిపారు. బుధవారం స్త్రీశక్తి భవన్‌లో మండల సమాఖ్య సభ్యులు, సంఘమిత్రలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు కూడా మా బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తామన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన సంఘాలు బ్యాంకులో ఖాతా ప్రారంభించాలని సూచించారు. ఇందుకు సంఘమిత్రలు మహిళా సంఘ సభ్యులకు పూర్తి సమాచారం తెలియపరచి సహకరించాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏపిఎం గంగాధర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమారమ్మ, సిసిలు భవాని శంకర్, శ్రీనివాసులు, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ మోహన్